keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శనివారం 18, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే

# కంటి వెలుగు..

**వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు**

- ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా
- చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

3వ పేజీలో..



## జిల్లాలో మాతృ మరణాలను

# నివారించాలి

**గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 11మరణాలు**

**ప్రసవానంతరం 45 రోజులు పర్యవేక్షించాలి**

- నూరుశాతం గర్భిణుల నమోదు చేపట్టాలి
- హిమోగ్లోబిన్ 8శాతం కంటే తక్కువ ఉంటే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని
- అధికారులకు సూచించిన కలెక్టర్ వీపీ.గౌతమ్

2 లో



## రైతులను ప్రభుత్వం

# ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

3వ పేజీలో..



# అకాల వర్షం.. అపార నష్టం





## అకాల వర్షంతో దెబ్బతిన్న మిర్చి, వరి పంటలు

- 500 ఎకరాల మిర్చి పంటలపై వర్షం ప్రభావం
- ఆందోళనలో మిర్చి రైతులు

(దుమ్ముగూడెం-కెరటం న్యూస్) :

మండలంలో గురువారం రాత్రి శుక్రవారం కురిసిన అకాల వర్షంతో మిర్చి వరి పంటలు దెబ్బతిన్నాయి తుఫాను ప్రభావంతో శుక్రవారం ఉదయం ఓ మోస్తరు భారీ వర్షం కురియగా ఈ అకాల వరస మిగతా 2లో..

# జిల్లాలో మాతృ మరణాలను నివారించాలి

- గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 11మరణాలు
- ప్రసవానంతరం 45 రోజులు పర్యవేక్షించాలి
- నూరుశాతం గర్భిణుల నమోదు చేపట్టాలి
- హిమోగ్లోబిన్ 8శాతం కంటే తక్కువ ఉంటే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని
- అధికారులకు సూచించిన కలెక్టర్ వీపీ.గౌతమ్





(ఖమ్మం-కెరటం న్యూస్):

జిల్లాలో మాతృ మరణాలను నివారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. జిల్లాలో ఏప్రిల్, 2022 నుండి నేటి వరకు 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఇందులో 7 మరణాలు ప్రసవ సంబంధ కారణాలు ఉండగా, మిగతా 4 మరణాలు ఇతర కారణాలతో జరిగినట్లు ఆయన తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు, మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ,సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారం పై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం 45 రోజులు ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. తల్లిపాలు సరిగా రాని వారికి, మాతృ మరణాలు జరిగిన శిశువులకు తల్లి పాలు బ్యాంకు నుండి తల్లిపాలు పొందేలా అవగాహన కల్పించాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏఎన్సి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. కేటాయించిన విధుల సక్రమంగా చేపట్టని వైద్యాధికారి నుండి వివరణ కు ఆదేశించాలని, ఏఎన్ఎం, ఆశా లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, గైనకాలజీ హెచ్ఓడి కృప ఉషశ్రీ, మమత వైద్య కళాశాల గైనకాలజీ హెచ్ఓడి డా. విజయశ్రీ, ఫోగ్సి బాధ్యులు డా. రెహానా బేగం, ప్రాజెక్ట్ అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం గర్భిణుల నమోదు చేపట్టాలి

వంద శాతం గర్భిణీ స్త్రీల నమోదులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ-శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి గర్భిణీ నమోదులు జరగాలని, వైద్య, ఆరోగ్య, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, నమోదైన వివరాలు ఇరు శాఖలు సరిచూసుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య పరీక్షలు సమయానుసారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హిమోగ్లోబిన్ 8 శాతం కంటే తక్కువ ఉన్న గర్భిణీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఐరన్, ఫోలిక్ మాత్రలు అందిస్తూ, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రతినెలా హిమోగ్లోబిన్ పరీక్షలు చేపట్టి, రక్తహీనత ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వయసుకు తగ్గ బరువులేని పిల్లలను గుర్తించి, తగుచర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో తీవ్రమైన పోషకాహారలోపం, మాధ్యమిక పోషకాహారలోపం ఉన్న పిల్లలకు తగిన వైద్య సహాయం అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాలన్నారు. ఇరు శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా సంక్షేమ అధికారిణి సంధ్యారాణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారులు, సిడిపివో లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభావంతో కల్లాలలో ఉన్న మిర్చి రాశులు వర్షం నీటితో తడిసాయి మండలంలో ప్రధానంగా బండారుగూడెం తూరిబాక నరసాపురం సీతారాంపురం రేగుబల్లి గంగోలు లక్ష్మీ నగరం సున్నం బట్టి తదితర ప్రాంతాలలో సుమారు 500 ఎకరాలలో 341 ,211 ,2222 ,మైకో మిర్చి రకాలు సాగుతున్నాయి ప్రస్తుత తరుణంలో అధిక భాగం మిర్చి తోటల నుండి పండు కాయలను కోసి కల్లాలు ఆరబెట్టే ప్రక్రియ కొనసాగుతుంది ఈ క్రమంలో అకాల వర్షం కురవడంతో రైతులు కాస్త కోస్తూ బరకాలు కప్పి మిర్చి పంటను కాపాడుకునే ప్రయత్నం చేసినప్పటికీ అధిక శాతం కల్లాలలో మిర్చి పంట తడిసింది దీంతోపాటు మిర్చి పొలాలలో చెట్లు మీద ఉన్న పనులు కూడా వర్షం తడవగా కొంత శాతం పండు కాయలు నేలరాలి దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఈ ఏడాది క్వింటాలు 19 వేల నుండి 22 వేల వరకు మిర్చి రేటు పలుకుతుండడంతో మిర్చి రైతులు ఈ ఏడాదైనా రేటు కాస్తంత పరవాలేదు అనుకుంటున్నా సమయంలో అకాల వర్షం రూపంలో మిర్చి రైతుల ఆశలపై నీళ్లు చల్లింది ప్రస్తుతం వర్షంతో రుచికల్లాలలో తడిసిన పంట రంగు మారి పండు కుళ్ళి బూజు పట్టి తదితర విధాలుగా పంట దెబ్బతినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు దీంతోపాటు పొలంలో చెట్టు మీద ఉన్న దోరకాయ పండు కూడా వర్షం కారణంగా కాయ తీవ్రంగా బూజుపట్టి దెబ్బ తినే అవకాశం ఉన్నట్లు దీంతో మిర్చి రేటు దారుణంగా పడిపోయే అవకాశం ఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు తుఫాను ప్రభావం మరో ఒకటి రెండు రోజులు ఇదే విధంగా కొనసాగితే మిర్చి పంటలు పూర్తిగా తడిసి భారీ నష్టమే జరుగుతుందని రైతులు తెలిపారు మిర్చి పంట తో పాటు మండలంలో రబి పంటలో అధికంగా సాగవుతున్న వరి పంటకూడా స్వల్పంగా నష్టం జరిగింది మండలంలో అధిక శాతం ఆడ మగ వరి సాగు సాగవుతుండగా ప్రస్తుతం వరి పంట సుంకు దశలో ఉంది ఈ ఆడ మగ పోరి సాగు పంటలను ఈ దశలో మగ వరి మొక్క నుండి అడా వరి మొక్కకు పుప్పుడిని ఆడ మగ వరి మొక్కలను క్రాసింగ్ పద్ధతిలో కలపడం ద్వారా ఆడ మొక్క ఇలాంటి కీలక సమయంలో ఈ అకాల వర్షం సంభవించడంతో మొగ వరి మొక్కలలో ఏర్పడి పుప్పడి నేల పాలయ్యింది ఈ కారణంగా ఆడ వరి మొక్కలో కంకి సరైన పద్ధతిలో తయారవ్వక దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని వరి రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికే మిర్చి వరి పంటలకి అధిక పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తుండగా అకాల వర్షం రూపంలో రైతులకు నష్టాన్ని తెచ్చిపెట్టింది ఈ పంటలతో పాటు అక్కడ నువ్వు కంది పంటలు కోసి కుప్పలు వేయగా ఆ పంటలు కూడా వర్షంలో తడిసి స్వల్పంగా దెబ్బతిన్నాయి దెబ్బతిన్న మిర్చి పంటలకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు



# ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్ష వల్లే

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దు

**బి. ఎస్. పి. ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టి. ఎస్. పి. ఎస్. సి. ప్రశ్న పత్రాల లీకేజి, గ్రూప్ 1 రద్దు కై తెలంగాణా రాష్ట్రం లోని30 లక్షల మంది నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగ నియామకాల్లో భాగంగా టి. ఎస్. పి. ఎస్. సి. బోర్డులో ప్రశ్న పత్రాల లీకేజీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బి. ఎస్. పి.రాష్ట్ర అధ్యక్షులుడా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ గారు చేపట్టినఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని బి. ఎస్. పి. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు అన్నారు.నిరుద్యోగుల పక్షాన ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్స్ ఎదురుగా బి. ఎస్. పి. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో నిరుద్యోగులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు మేకతోట్టి పుల్లయ్య, బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దు బి. ఎస్. పి. విజయమని అన్నారు. నీళ్లు, నిధులు, నియమకాలు నినాదంతో అధికారంలోకి వచ్చినకె. సి. ఆర్. నియామక పరీక్షల ప్రశ్న పత్రాలు లీకవుతున్నా పట్టించుకోవడం లేదని,



రాష్ట్రం లోని ఏ రాజకీయ పార్టీ నిరుద్యోగుల గురించి పట్టించుకోవడం లేదని, విద్యార్థుల బలిదానాలతో గద్దెనెక్కిన కె. సి. ఆర్. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని, విద్యార్థులు తమ చావుకు ముఖ్యమంత్రి కారణమని లేఖలు రాసి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. విద్య విలువ తెలియని, పరిపాలన మీద పట్టులేని పాలకుల వలనే విద్యా, ఉద్యోగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు.నిరుద్యోగులకు అండగా, వారికి న్యాయం జరిగే వరకుబి. ఎస్. పి. వారికి అండగా ఉంటుందన్నారు.ఈ లీకేజి వ్యవహారంలో ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ రద్దును రేపు బి. ఎస్. పి. విజయోత్సవ వేడుకగా విద్యార్థులతో కలిసి జరుపుకోవాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి. ఉపేందర్,సి. హెచ్. చంద్ర మోహన్,పి. విజయ్, జిల్లా మహిళా కన్వీనర్లు ఉప్పాల మంజుల, బానోత్ రజిని, అసెంబ్లీ నాయకులు వెన్నబోయిన రమేష్, దారెల్లి రమేష్, మట్టే నాగేశ్వరరావు, బాలరాజు, కొమ్ము పూలే, మాల్సూర్, చిన్న రామయ్య, ఎన్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత రెండు రోజులుగా గాలి వానలు, అకాల వర్షాలకు, జిల్లాలో వ్యవసాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొక్కజొన్న, మిరప, వరి ,మామిడి పంటలు వేసిన రైతులు బాగా నష్టపోయారు. ఆరు గాలం కష్టపడి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే, పంటలు పండి చేతికి వచ్చే సమయాన కురిసిన అకాల వర్షాల వలన రైతులు కోలుకోని విధంగా నష్టపోయారు. పంటల కోసం తెచ్చిన అప్పులకు రైతులను ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికనసర్వే చేసి రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు భరోసా కలిగించేలా నష్టపరిహారం పై ప్రకటన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం డిమాండ్**

**వైరా,కెరటం న్యూస్**



వైరా నియోజకవర్గంగా మరియు జిల్లా వ్యాప్తంగా ఆకాల వర్షం తుపానులతో నష్టపోయిన మొక్కజొన్న రైతులు, మిర్చి, యాసంగి వరి తదితర పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని వెంటనే ప్రభుత్వం సర్వే నిర్వహించి నష్టపరిహారం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి

**పంట నష్టం నమోదు కి మాత్రమే ప్రభుత్వం పరిమితం కాకుండా పరిహారం అందించాలి**

**బొంతు రాంబాబు కార్యదర్శి తెలంగాణ రైతు సంఘం**

వైరా, కెరటం న్యూస్

గురువారం కురిసిన వడగండ్ల వాన, వీచిన గాలి కి ఖమ్మం జిల్లాలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతింది అని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.శుక్రవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజర, సిద్దిక్నగర్ గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వడగండ్ల వానతో దెబ్బ తిన్న మొక్కజొన్న పంట, మిర్చి పంట లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో అనేక మండలాల్లో వడగండ్ల వానతో పాటు గాలి వీచి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి అని అన్నారు, మొక్కజొన్న రైతు ఎనబై నుంచి తోభై రోజుల నుంచి కరెంటు కోతలు, సాగర్ జలాలు సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటు పంట కాపాడుకోవడానికి రైతు శ్రమ పడి తీరా పంట చేతికొచ్చే దశలో వడగండ్ల వానతో పాటు గాలి వీచి పూర్తిగా దెబ్బతింది అని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి దెబ్బ తిన్న పంటలను వ్యవసాయ శాఖ నమోదు చేయాలని ఆదేశించారు పంట నమోదు కంటితుడుపు చర్య కాకుండా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండవ బ్రహ్మ మేశ్వరావు, ఎస్ కె సిద్ధా,భాస్కర్, ప్రభాకరరావు, పాసంగులపాటి రవి, పాటి శ్రీనివాసరావు, కోపెల భూషణం,రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా**

**చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**నన్నక కోటయ్య, కెరటం న్యూస్**

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పేర్కొన్నారు శుక్రవారం నాడు చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు



కంటి సమస్యల తో బాధపడవద్దనే లక్ష్యం తో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు ఈ కంటి వెలుగు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్ ను ప్రారంభించిన

# జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల



**నన్నక కోటయ్య, (చింతకాని) కెరటం న్యూస్**

చింతకాని మండలం తిమ్మినెనిపాలెం గ్రామానికి చెందిన నాదెండ్ల జయరాజు గారికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు పథకం ద్వారా మంజూరైనటువంటి డయాగ్నస్టిక్ ల్యాబ్ ను ఖమ్మం బాబురావు పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన ల్యాబ్ ను చింతకాని మండల ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంబించారు.

# మొక్క జొన్న రైతులను ఆదుకోవాలి

**నన్నక కోటయ్య, (చింతకాని) కెరటం న్యూస్**

గురువారం కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకొని, నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నరసింహ పురం గ్రామం లో అకాల వర్షానికి నష్టపోయిన మొక్క జొన్న పంటలను వారు పరశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం కురిసిన గాలితో కూడిన అకాల వర్షం వలన మొక్కజొన్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందిని చింతకాని మండల పరిధిలో రబీ సీజన్ లో 25 వేల ఎకరాలు రైతులు మొక్కజొన్న పంటనేసినారని నిన్న కురిసిన అకాల వర్షంతో మండలంలో సుమారు నాలుగు నుంచి 6000 ఎకరాలు నేలమట్టమయ్యాయని



దీనివల్ల మొక్క జొన్న పంట వేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్షను బగ్నం చేయడం పై నిరసన

**కెరటం న్యూస్ మార్చి 17 దుమ్ముగూడెం :**

టి ఎస్ పి ఎస్ సి ప్రశ్నా పత్రం లీకేజీ అయినందున టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ శాంతి యుతంగా శుక్రవారం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా భగ్నం చేసి హౌజ్ అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ బీఎస్పీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మూలకపాడు సెంటర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు రోడ్డుపై బైఠాయించిన నాయకులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలం కో కన్వీనర్ కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఆమరణ నిరాహార దీక్ష ఫలితం గానే గ్రూప్ 1ప్రిలిమ్స్, డి ఏ ఓ, ఏ ఈ పరీక్షలు రద్దు చేశారని అన్నారు తెలంగాణ లో నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి కొరకు బహుజన సమాజ్ పార్టీ నీ ప్రజలు



ఆదరించాలని కోరారు... ఈ కార్యక్రమం లో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ పొడుతూరి రవీంద్ర ప్రసాద్ ,మండల కార్యదర్శి,నర్సాపురం సెక్టార్ అధ్యక్షులు కనుకు సాగర్,కమలాపురం సెక్టార్ అధ్యక్షులు సోందే వెంకటరాజు,బి యస్ పి నాయకులు కె నారాయణ భూపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ అగ్ని ప్రమాదంలో సుర్దేపల్లి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

## గ్రామంలో విషాదఛాయలు

**కెరటం న్యూస్, నేలకొండపల్లి 17**

మండలంలోని సుద్దేపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి కుంచం త్రివేణి(22) హైదరాబాదులోని స్వప్న లోక్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందింది. వివరాల ప్రకారం స్వప్న లోక్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్లో త్రివేణి అద్దెకు ఉంటూ ఉద్యోగం చేస్తుంది. గురువారం సాయంత్రం అపార్ట్మెంట్లో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో త్రివేణి మృతి చెందింది. ప్రమాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన త్రివేణి చదువులో రాణిస్తూ ఇటీవలే హైదరాబాదులోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించింది.



తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ కూతురు త్రివేణిని బీటెక్ వరకు చదివించారు. తల్లిదండ్రుల కష్టానికి, ఆకాంక్షలకు అనుగుణంగా త్రివేణి పట్టుదలగా చదివి సాఫ్ట్వేర్ లో పైచేయి సాధించింది. ఉద్యోగం వచ్చిందన్న ఆనందం, అనుభూతులు పొందేలోపే అగ్ని ప్రమాద రూపంలో కూతురు దూరం కావడంతో ఆ తల్లిదండ్రుల కడుపు కోత, మనోవేదన ప్రతి ఒక్కరికి కంటనీరు తెప్పించింది. ఎన్నో కష్టాలు పడి కూతురుని ఉన్నత చదువులు చదివించామని ఉద్యోగం చేస్తూ ఆనందంగా ఉన్న సమయంలో కన్న కూతురు దూరం కావడంతో త్రివేణి తల్లిదండ్రులు రామారావు రమణమ్మ రోదనలు ఆపడం ఎవరి తరం కాలేదు. తమతో కలిసిమెలిసి సరదాగా ఉండే త్రివేణి మృతి చెందడంతో స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.

# దుమ్ముగూడెం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిస్టిక్ ఎగ్జామినేషన్

**కమిటీ కెరటం న్యూస్ మార్చి 17 దుమ్ముగూడెం**

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమై శుక్రవారం మూడో రోజుకు చేరుకోగా దుమ్ముగూడెం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ శుక్రవారం సందర్శించి తనిఖీ చేసింది ఈ తనికెలో భాగంగా పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన త్రాగు నీటి ఏర్పాట్లను మరుగు దొడ్లను ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఈ సందర్భంగా పరిశీలించారు మూడవరోజు పరీక్షలలో భాగంగా ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలకు 273 మంది హాజరు కావాల్సి ఉండగా 23 మంది గైర్హాజయ్యారని 250 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని చీప్ సూపర్ ఇండెంట్ ఎల్ వెంకటేశ్వర్లు డిపార్ట్మెంట్ ఆఫీ సర్ శ్రీ కె గరుడాచలం తనకి బృందానికి తెలియ జేశారు. డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులైన బి సులోచన రాణి డిఐఈఓ యూసఫ్ సుధా కర్ొండ్డిలు పాల్గొనగా వీరి వెంట దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ ఎస్సై రవికుమార్ వున్నారు .

# రఘునాధపాలెం ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి

### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్

**ఖమ్మం మార్చి 17, కెరటం న్యూస్**

డాక్టర్ ప్రీతి ఆత్మహత్య సంఘటనపై ఈనెల 13వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు మెమొండం ఇవ్వడానికి వెళుతున్న సమయంలో రఘునాధపాలెం ఎస్సై మాచినేని రవి, తిరుమలాయ పాలేం మండల అధ్యక్షుడు భూక్య వీరన్న నో అడ్డుగోటమే కాకుండా అనుచితంగా ప్రవర్తించారని వెంటనే ఆయన పై చర్యలు చేపట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మం లోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్ఐ రవి తమ సంఘం నాయకుడు వీరన్న కులం పేరుతో దూషించడమే కాకుండా భౌతికంగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇటువంటి అనుచిత చర్యలకు పాల్పడిన ఎస్సై పై శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం వీరన్న పై మాత్రమే కాకుండా ఇతర నాయకులను సైతం అడ్డుకొని వారిని కూడా అసభ్యంగా దుర్భసలాడారని చెప్పారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ అంశంపై ఖమ్మం పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ లతో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్కు, మానవ హక్కుల సంఘం కు కూడా ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. తక్షణమే స్పందించకపోతే దశల వారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు . ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ నాయక్, మహిళ నాయకురాలు ఉపేంద్ర, రమ్య , కోటేష్ నాయక్, వీరన్న నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాలవర్షంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**కెరటం న్యూస్ మార్చి 17 దుమ్ముగూడెం :**

తుఫాను ప్రభావంతో గత రెండురోజులుగా కురుస్తున్న ఆకాల వర్షం తో మండల వ్యాప్తంగా మిర్చి వరి ఇతరత్రా పంటలు తడిసి దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని . తెలంగాణ రైతు సంఘం (సి.పి.ఐ). కార్యదర్శివర్గ సభ్యులు తాటిపూడి రమేష్ అన్నారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ కారణంగా మండలంలోని రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఎండిన మిర్చి రాశుల చుట్టూ వరదనీరుచేరటం తో మిర్చి రంగు మారి ధర తగ్గే ప్రమాదం ఉందని. కోసిన మిర్చి నీటిలో ఉంటే మరోవైపు ఎండ లేకపోవడం బరకాలు కప్పడం వలన బూజు పట్టే అవకాశం ఉందని అన్నారు.మండల వ్యాప్తంగా ఎక్కువగా వరి,మిర్చి పంట సాగు చేస్తున్నారని ప్రస్తుతం వరి సుంకు దశలో ఉందని దీంతో సుంకు రాలడం వలన అత్యధికంగా తాలు గింజలు ఏర్పడి దిగుబడి తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మండలం లో అధిక శాతం శ్రీవరి సాగు పద్ధతి, విత్తనోత్పత్తి కొరకు పంటలు పండిఅటున్నారని. ఇప్పటుకే లక్షల రూపాయల పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. అవన్నీ ప్రైవేట్ సంస్థలు చేతిలో ఉన్నాయని రైతులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి గుర్తించి పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాల పేర్లతో ఎకరానికి ఐదు నుండి పది వేల రూపాయలు ఇస్తుంది కానీ. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు. రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం లేదని విమర్శించారు. రైతులు చనిపోయిన తర్వాత వచ్చే పథకాలు డబ్బులు వల్ల రైతులకు ఆత్మగౌరవం ఉండదని రైతు బ్రతికుండగా కష్టాలను తీర్చే విధంగా పప్రభుత్వ పథకాలు ఉండాలని సూచించారు.